LV Prasad Eye Institute
So that all may see

**పత్రికా ప్రకటన**

# దృష్టి సమస్యలున్నవారికి హ్యూమనిస్టిక్ కో-డిజైన్ వర్క్ షాప్ ముగింపు

*ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ మరియు ఎంఐటి-ఇండియా నిర్వహించిన మూడు రోజుల వర్క్ షాప్*

**హైదరాబాద్, జనవరి 19, 2019:** ఎంఐటి-ఇండియానుంచి స్పాన్సర్షిప్ తో ఎల్విపిఇఐ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ మరియు ఎంఐటి (మాస్సచుసేట్స్) మరియు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ 'హ్యూమనిస్టిక్ కో-డిజైన్ ఫర్ ది విజువల్లీ ఇమ్పైయిర్డ్' అంశంపై ఒక మూడురోజుల వర్క్ షాపును హైదరాబాద్లో నిర్వహించారు. దృష్టి వైకల్యాలున్నవారితో నేరుగా కలిసి పనిచేస్తూ, వారి సమస్యలను పరీక్షిస్తూ, పరిష్కారాలను గుర్తించడానికి డిజైన్ మరియు ఇంజినీరింగ్ విద్యార్థులకు ఇది ఒక అనువైన వేదిక. వైకల్యాల అవసరాలను మరియు కో-డిజైన్ ను అర్థంచేసుకోవడానికి భారతదేశంలోని కొన్ని సంస్థలను సందర్శించే ఈ ఎంఐటి (మాస్సచుసేట్స్) బృందంయొక్క ఈ పర్యటన ఎంఐటి ఇండియా వార్షిక కార్యక్రమంలో ఒక భాగం.

ఉపయోక్తకు పరిష్కారాల నిర్మాణం చేసేటప్పుడు వారి ప్రేరణలను దృష్టిలో ఉంచుకునే ఆలోచనను హ్యూమనిస్టిక్ కో-డిజైన్ పెంచుతుంది. డిజైన్/ఇంజినీరింగ్ కార్యక్రమం లేకుండా వ్యక్తులతో సంపూర్ణ సంపర్కంద్వారా ప్రక్రియ మొదలవుతుంది. అంతర్గత మానవత్వం మరియు సేవాభావంద్వారా నిర్దిష్టమైన నమూనాలు తమంతట తాము బహిర్గతమవుతాయి.

"నేత్ర సంరక్షణ పంపిణీ, కంటి జీవశాస్త్రం, శస్త్రచికిత్సా ప్రక్రియలు, నేత్రనిధి మరియు బాలల నేత్ర ఆరోగ్యంవంటి రంగాలలో అనేక నినూత్న ఆవిష్కారాలకు అనేక సంవత్సరాలుగా ఎల్విపిఇఐ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ నిలయంగా ఉన్నది. ఈ వర్క్ షాపుద్వారా తమ ఆవిష్కరణలను మూలరూపంనుంచి ఉత్పాదనగా చూడగలగడానికి యువ మేధస్సులకు ఎల్విపిఇఐ ఒక వేదికను అందించింది. మేము అద్భుతమైన శ్రేణిలో అవకాశాలను చూసాము" అన్నారు ఎల్విపిఇఐ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్లోని ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రఘు గుళ్ళపల్లి.

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో దృష్టి పునరావాసం ఒక అంతర్గత భాగం. నిర్ధారణ మరియు దృష్టి మాంద్య ఉపకరణాలను ఇవ్వడం మొదలుకొని దృష్టి మాంద్యం మరియు అంధత్వం

LV Prasad Eye Institute

ఉన్న రోగులు వారి పనితీరు సామర్ధ్యం సాధ్యమైనంత అత్యుత్తమ స్థాయిని పొందడానికి శిక్షణ లేదా పునఃశిక్షణలద్వారా సామాజిక, విద్య మరియు వృత్తి పునరావాసంవరకూ సమగ్ర సేవలు విస్తరించి ఉన్నాయి.

ఈ వర్క్‌షాప్లో పాల్గొన్నవారు ఫోకస్ బృందాలు, పునరావాస నిపుణులు మరియు వివిధ రంగాలలోని వృత్తినిపుణులతో కలిసి పనిచేసారు. పాల్గొన్నవారికి ఎంఐటిలో అధ్యాపకులు మరియు పరిశోధనా శాస్త్రవేత్త డా కైలె కీనె, ఎల్విపిఇఐలో సెంటర్ ఫర్ రీహాబిలిటేషన్ ఆఫ్ ది బ్లైండ్ అండ్ విజువల్లీ ఇంపెయిర్డ్ విభాగాధిపతి డా బ్యూలా క్రిస్టీ మార్గదర్శకులుగా వ్యవహరించారు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పధమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చ్ ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్ధ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. మరిన్ని వివరాలకు, www.lvpei.org చూడండి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 177 దృష్టి కేంద్రాలున్నాయి.
ఎల్విపిఇఐ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ గురించిన మరింత సమాచారానికి www.lvpei.tech సందర్శించండి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి

హెడ్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, హైదరాబాద్

ఫోన్: +91 040 23547254, +91 040 30612444; Mobile: +91 9849171895

ఈమెయిల్:: ysreedevi@lvpei.org